


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 25 అక్టోబర్ 2025

పేజీలు - 08




# బ్రాండ్ ఒకటి..
# లేబుల్ మరొకటి?

- మద్యం క్యూఆర్ కోడ్‌తోనూ వినియోగదారులకు కుచ్చుటోపి
- కొనుగోలు చేసింది బ్రాండ్ ఒకటైతే.. స్కాన్ చేస్తే బిల్లు మరో బ్రాండ్ పేరుతో..
- మద్యం సీసాలపై సీలు, లేబుళ్లు తొలగించి ఇస్తున్న బార్లు, మద్యం దుకాణ నిర్వాహకులు
- ఇదేమిటని ప్రశ్నిస్తే.. దౌర్జన్యం..
- ప్రొద్దుటూరులో యధేశ్చగా సాగుతున్న దందా
- ఫిర్యాదులు వస్తేగాని స్పందించని ఎక్సైజ్ అధికారులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతీ మద్యం సీసా క్యూఆర్ కోడ్ ఆధారంగా ధ్రువీకరించుకునేందుకు వినియోగదారులకు అనుమతినిచ్చింది. అయితే కడప జిల్లాలో ఈ వ్యవహారంలో కూడా మద్యం మాయగాళ్లు తమ ప్రభావాన్ని చూపుతున్నారు. మద్యం ఒక బ్రాండ్ కొటే దానిపై లేబుల్ మరో బ్రాండ్ చూపుతోంది. సీల్.. లేబుల్ తొలగించి.. నాసిరకం కల్తీ మద్యాన్ని వినియోగదారులకు అంటగడుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మీరు అడిగిన బ్రాండ్ లేదని చెబుతూ దౌర్జన్యానికి దిగుతున్నారు. ప్రొద్దుటూరు పట్టణంలోని పలు దుకాణాలు, బార్లలో ఈ వ్యవహారం బహిరంగంగానే సాగుతోంది.

ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న కల్తీ మద్యం సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మద్యం దుకాణాలు, బార్‌లు, ప్రీమియం స్టోర్లు వంటి అన్ని లైసెన్స్‌డ్ ప్రాంగణాల్లో ఏపీఎస్‌బీసీఎల్ సరఫరా చేసిన నాణ్యమైన మద్యం విక్రయాలకే అనుమతి ఉంటుంది. నకిలీ మద్యం సమస్యను నియంత్రించడంలో టెక్నాలజీని ఉపయోగించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ప్రతీ మద్యం సీసా క్యూఆర్ కోడ్ ఆధారంగా ధ్రువీకరించాల్సిందే. ఎక్సైజ్ శాఖ రూపొందించిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా ఈ ధ్రువీకరణ జరుగుతుంది. మద్యం విక్రయించే ప్రతి మిగతా 2పేజీలో

## అభివృద్ధి దిశగా..
# పుష్పగిరి



- రెండవ దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన పుష్పగిరి
- భక్తులకు వసతుల లేమితో తీవ్ర ఇబ్బందులు
- ఫుట్ బ్రిడ్జి కోసం ప్రజల ఎన్నేళ్ల డిమాండ్
- నదిని దాటుతుండే ప్రమాదాలు ప్రాణాలు తీస్తున్న వాస్తవం
- గతంలో హామీలు ఇచ్చినా అభివృద్ధి జరగలేదు
- పుత్తా కుటుంబం పట్టుదల - అభివృద్ధి దిశగా పయనం
- యువ ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కృషిపై ప్రజల్లో విశ్వాసం
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి పర్యటనతో కొత్త ఆశలు
- ప్రజల ఆకాంక్ష - పుష్పగిరి రూపం మారాలి
- పర్యాటక కేంద్రంగా మారే అవకాశం ఉన్న పుణ్యక్షేత్రం

వల్లూరు, మేజర్‌న్యూస్ : భారతదేశంలో రెండవ దక్షిణ కాశీగా పేరుగాంచిన పుణ్యక్షేత్రమైన పుష్పగిరి అభివృద్ధి జరగాలన్న ఆశతో కడప జిల్లా ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్నారు, పవిత్రమైన ఈ క్షేత్రంలో ఐదు నదులు కలిసే చారిత్రక ప్రదేశంగా ఆధ్యాత్మికంగా విశేష ప్రాధాన్యం కలిగినది, వల్లూరు మండల పరిధిలో ఉన్నది ప్రజల అభిప్రాయం ప్రకారం ఇక్కడ ప్రాథమిక సదుపాయాల లేమితో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ..మిగతా 2పేజీలో

## ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిచే బుగ్గవంక ప్రాజెక్టు
# నీరు విడుదల



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి శుక్రవారం బుగ్గవంక ప్రాజెక్టు నుండి 500 క్యూసెక్కుల నీటిని చెరువులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైతన్య రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం బుగ్గవంక ప్రాజెక్టులో ఇన్‌ఫ్లో 1600 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 500 క్యూసెక్కులుగా ఉంది. రైతుల సాగునీటి ..మిగతా 2పేజీలో

## సాగైనా పంటలకు
# ఇబ్బందులే..

- రైతులను కుదిపేస్తున్న వర్షాలు
- పోటెత్తిన కుందూ, మడువంక
- స్తంభించిన రాకపోకలు
- తాహాశీల్దార్,ఎంపీడీవో పరిశీలన



రాజుపాళెం, మేజర్‌న్యూస్:అధిక వర్షాలు రైతులను కుదిపేస్తున్నాయి గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సాగైనాపంటలకు ఇబ్బందిగా మారింది వర్షపు నీరు ఎక్కువైలోతట్టు పొలాల్లో వర్షపు నీరు నిలిచి ఉంది మినుము పంటపసుపు రంగులోకి మారింది జొన్న నువ్వుల పంటలు సాగుచేసిన రైతులు కష్టాలు ..మిగతా 2పేజీలో

## కడప నగరంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేసిన ఎస్పీ



8లో

## వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** తాజా వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటలను ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా కేం ద్ర ప్రధాన శాస్త్రవేత్తడాక్టర్ జి.ప్రభాకర్ రెడ్డి, శాస్త్రవేత్తలు డాక్టర్ కె.సునీల్ కుమార్, సుబ్ర హ్మణ్యం, యాస్మిన్ పరిశీలించారు. మండలంలోని ఓబులంపల్లె, గుర్రం పాడు గ్రామాల్లో సాగుచేసిన వరి పంటల పరిస్థితిని వారు ప్రత్యక్షంగా గమనించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు.వర్షాల కారణంగా నేలపై పడిపోయిన వరి ధాన్యం మొలక రాకుం డా ఉండేందుకు ఉప్పు 50 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు.అలాగే నల్ల గింజ, పాము పొడ,పొట్టకుళు ్ల, మారేడు తెగులు రాకుండా ఉండేందుకు ప్రాపికోనజోల్ 200 మిల్లీ లీటర్లు లేదా ఎక్సా కొనజ్వల్ 200 మిల్లీ లీటర్లు ఎకరాకు పిచికారి చేయాలి అని సూచించారు.అదేవిధంగా ఈ వాతావరణంలో దోమపోటు తీవ్రంగా ఉందని దానిని నివారించేందుకు పైయోట్రోజన్ 120 గ్రాములు లేదా డైనోటెఫ్యూరాన్ 80 గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయ కుడు సునీల్ కుమార్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి బుగ్గవంక ప్రాజెక్టు నీరు విడుదల

(మొదటి పేజీ తరువాయి)



అవసరాలకూ, ప్రజల త్రాగునీటి అవసరాలకూ ప్రాధాన్యం ఇచ్చి నీటిని విడుదల చేస్తున్నాం. సకాలంలో వర్షాలు కురవడంతో ఎక్కడా నీటి కొరత లేదు అని తెలిపారు.అలాగే ఎడమ కాలువ ద్వారా ఇప్పెంట, నక్కలకుంట, చింతకొమ్మదిన్నె చెరువులకు, కుడి కాలువ ద్వారా రెడ్డి చెరువుకు నీరు చేరనున్నట్లు వివరించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రైతులకు నిజమైన మేలు జరుగుతుంది అనడానికి ఈ నీటి విడుదల నిదర్శనం. రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్లూరు మండలంలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

### ఎస్సై రామకృష్ణ



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అనధికారంగా మద్యం అమ్మకాలు, బెల్ట్ షాపులు నిర్వహించినా, బెల్ట్ షాపులను ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అట్లూరు ఎస్సై రామకృష్ణ తెలిపారు శుక్రవారం ఆయన సిబ్బందితో కలిసి మండల వ్యాప్తంగా అనుమానిత బెల్ట్ దుకాణాలను, కిరాణా షాపులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ బెల్టు షాపులను ప్రోత్సహించినా, నిర్వహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు అట్లూరు మండల పరిధిలో గల మద్యం షాపు యజమానులను హెచ్చరించారు అట్లూరు స్టేషన్ పరిధిలో నాటుసారా, అనధికార మద్యం విక్రయాలు, బెల్ట్ షాపులు, గంజాయి అమ్మకాల గురించి 9121100629 అను నెంబర్ కు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# బ్రాండ్ ఒకటి.. లేబుల్ మరోకటి..

(మొదటి పేజీ తరువాయి)

దుకాణదారుడు, బార్ మేనేజర్ విక్రయించబోయే ముందు సీసాలపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి రికార్డులో నమోదు చేయాలి. స్కాన్ చేసిన తర్వాత యాప్‌లో ధ్రువీకృత మద్యం -ఏపీఎస్‌బీసీఎల్ అని వస్తేనే ఆ మద్యం విక్రయించవచ్చు. అయితే నకిలీ/తారుమారు చేసిన కోడ్ లేదా కోడ్ నాట్ ఫౌండ్ అని చూపితే వెంటనే విక్రయాన్ని ఆపి, ఆ సీసాలను పక్కన పెట్టి ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇవ్వాలి. విక్రయదారులు మద్యం విక్రయించే ముందు సీసాపై సీలు, మూతలు సరిగా ఉన్నాయా? హాలోగ్రామ్ నిజమైనదేనా? అని పరిశీలించాలి. ఈ విధానం వల్ల నకిలీ మద్యం విక్రయ దశలోనే గుర్తించ గలిగే అవకాశం లభిస్తుంది. ఇది ప్రభుత్వ నిబంధన. కానీ జిల్లాలో ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విక్రయాలు సాగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొనుగోలు చేసిన మద్యం బ్రాండ్ ఒకటైతే క్యూఆర్‌కోడ్‌లో మరొకటి చూపుతోంది. మద్యం సీసాలకు ఉన్న సీల్‌ను, క్యూఆర్ కోడ్ లేబుళ్ళను మద్యం దుకాణదారులు, బార్ నిర్వాహకులు తొలగిస్తున్నారు. జిల్లాలో 151 మద్యం దుకాణాలు 23 బార్‌లు కొనసాగుతున్నాయి. ప్రధానంగా ఇటువంటి ఆరోపణలు ప్రొద్దుటూరులోని కొన్ని బార్లు, దుకాణాలపై వినిపిస్తున్నాయి. శుక్రవారం కొంత మంది యువకులు ప్రొద్దుటూరులోని ఒక బార్‌కు వెళ్ళి గ్రీన్ కొరియర్ బ్రాంది ఫుల్ బాటిల్‌ను ఆర్డర్ చేశారు. సప్లయర్స్ బాటిల్ సీలు, క్యూఆర్ కోడ్ లేబల్‌ను తొలగించి సరఫరా చేశారు. సీలు లేకపోవడంతో దాన్ని వారు తిరస్కరించారు. క్వార్టర్ బాటిల్‌ను కొరగా దాన్ని స్కాన్ చేస్తే రాయల్ చాలెంజ్ బ్రాండ్ చూపుతూ బిల్లు ఆ బ్రాండ్‌కు సంబంధించే వస్తోంది. అనుమానం వచ్చి కొరియన్ బ్రాంది తెప్పించుకోగా అది ఛీప్ లిక్కర వాసనతో కంపుకొడుతోందని వినియోగదారులు తెలిపారు. ఇదేమిటని వారు బార్ నిర్వాహకులను ప్రశ్నిస్తే మీరు కోరిన మద్యం మావద్ద లేదని వెల్లండి అంటూ బలవంతంగా బయటకు పంపినట్లు తెలుస్తోంది. దీంతో యువకులు కొనుగోలు చేసిన మద్యాన్ని ల్యాబ్‌కు పంపినట్లు తెలుస్తోంది. మరో దుకాణంలోనూ ఇదే తంతు కొనసాగింది. బాటిల్‌పై ఉన్న క్యూఆర్‌కోడ్ లేబుల్‌ను తొలగించి ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఒక వైపు అధికారులు మాత్రం కడప జిల్లాలో ఎటువంటి అక్రమాలు జరగడం లేదని, నాసిరకం మద్యం మన జిల్లా సరిహద్దులు కూడా తాకలేదని చెబుతుంటే మరో వైపు మాత్రం కొనుగోలు చేసిన బ్రాండ్ ఒకటైతే స్కానింగ్ లేబుల్ మరో కంపెనీది చూపుతోంది. మద్యం బాటిల్ ఇచ్చే ముందే స్టిక్కర్‌ను తొలగించి వినియోగదారులకు అందజేస్తున్నారు.

**యదేశ్ఛగా నాసిరకం మద్యం?..**

జిల్లాలోని ప్రొద్దుటూరు, కడప తదితర ప్రాంతాల్లో నాసిరకం మద్యం అమ్మకాలు సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికంగా వాడుకలో ఉన్న కొన్ని ప్రముఖ బ్రాండ్ల పేరుతో యథేశ్ఛగా విక్రయాలు సాగుతున్నాయి. ప్రభుత్వం మంచి లక్ష్యంతో కల్తీ మద్యాన్ని అరికట్టేందుకు క్యూఆర్ కోడ్‌ను ప్రవేశపెట్టినా మద్యం దుకాణాల నిర్వాహకులు మాత్రం పెద్దగా పాటించడం లేదు. సాధారణ, మధ్యతరగతి, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయలేని వారిని లక్ష్యం చేసుకుని ఈ విక్రయాలు సాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇదే వ్యవహారం సాగుతోందని చెప్పకపోయినా ప్రొద్దుటూరులోని కొన్ని బార్లు, దుకాణాల్లో మాత్రం ఈ వ్యవహారం బహిరంగంగానే నడుస్తోంది. మద్యం విక్రయదారులు వారు అమ్మకాలకు సంబంధించి మద్యం బ్రాండ్ పేరు, బ్యాచ్ నంబరు, క్యూఆర్ కోడ్ వెరిఫికేషన్ టైమ్ స్టాంప్, ధ్రువీకరణ ఫలిత స్థితి నమోదు చేయాలి. దుకాణ యజమానులు లేదా మేనేజర్లు ఈ రిజిస్టర్‌ను భద్రంగా ఉంచి, తనిఖీకి వచ్చిన ఎక్సైజ్ అధికారులకు చూపించాలి. కానీ ఇది సక్రమంగా జరగడం లేదు. అధికారులు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి. ప్రభుత్వ లక్ష్యం సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# అభివృద్ధికి నోచుకోని.. పుష్పగిరి

(మొదటి పేజీ తరువాయి)

మరుగుదొడ్లు, ధ్యాన మండపాలు, విశ్రాంతి స్థలాలు లేనందువల్ల పెద్ద ఎత్తున వచ్చే భక్తులు బహిరంగ ప్రదేశాల్లోనే పనులు చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది, ఫుట్ బ్రిడ్జి నిర్మాణం ప్రజల ప్రధాన కోరిక సంప్రదాయం ప్రకారం భక్తులు ముందుగా కింద గ్రామంలోని శివ పార్వతుల ఆలయంలో పూజలు చేసి, అనంతరం కొండపై ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి వెళ్లాలి, ఈ ప్రక్రియలో భక్తులు నీటిలో దాటి వెళ్లాల్సి రావడం వల్ల ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో భక్తులు ఫుట్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎన్నో విజ్ఞప్తి చేస్తున్నారు. బ్రిడ్జి ఉంటే సంప్ర దాయం కొనసాగితే భక్తులు సురక్షితంగా పూజలు చేసుకోవచ్చునని ప్రజలు కోరుతున్నారు. గతంలో హామీలు వాస్తవంలో మాత్రం నిశ్శబ్దం, ఇప్పటి వరకు పలు రాజకీయ నాయకులు పుష్పగిరి అభివృద్ధి చేస్తాం, బ్రిడ్జి నిర్మిస్తామని హామీలు ఇచ్చారు, అంచనాలు వేసి, ఫైళ్లు సాంక్షన్ చేసినా, పనులు మాత్రం మొదలుకాలేదు, కొన్నిశంకుస్థాపనలు జరిగినా అభివృద్ధి మాత్రంఆగిపోయింది.

**పుత్తా కుటుంబం పట్టుదల ప్రజల్లో నూతన విశ్వాసం**

రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పుష్పగిరి అభివృద్ధి పట్ల చాలా కాలంగా ఆసక్తి కనబరుస్తున్నారు, ఆయన తనయుడు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కూడా అదే ధ్యేయంతో ముందుకు సాగుతున్నారు, అభివృద్ధే నా లక్ష్యం. పుష్పగిరిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం అని యువ ఎమ్మెల్యే పట్టుదల, ప్రజలు కూడా పుత్తా కుటుంబం పట్టుదల ఉంటే ఈసారి పుష్పగిరి రూపం మారడం ఖాయం అని నమ్ముతున్నారు, మంత్రివర్యుల పర్యటన ప్రజల్లో కొత్త ఆశలు, నేడు పుష్పగిరికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి పర్యటనకు రావడంతో ప్రజల్లో కొత్త ఉత్సాహం నెలకొంది, ఇప్పుడైనా పుష్పగిరి అభివృద్ధి సాధ్యమవుతుందా, ఈ బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవుతుంది అని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు, మంత్రివర్యుల పర్యటనతో పాటు స్థానిక ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పుడైనా ఈ ప్రభుత్వంలోనైనా పుణ్యక్షేత్ర అభివృద్ధి జరుగుతుందా అని ఎదురుచూస్తున్నారు, పుష్పగిరి పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రంగా మారే అవకాశం, పుష్పగిరిలో ఐదు నదులు కలవడం, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం ఉన్నత స్థాయిలో ఉండటం, బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగడం వంటి ప్రత్యేకతలతో ఇది దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది, సరైన ప్రణాళికతో అభివృద్ధి జరిగితే పర్యాటక, ఆధ్యాత్మిక రంగాల్లో కొత్త మార్గాలు తెరుచుకుంటాయి, ప్రజల ఆకాంక్ష ఈ సారి నిజమవుతుందా గతంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుణ అని ప్రజల్లో ఉంది, ఇప్పుడు ప్రభుత్వం కృషి చేస్తే పుష్పగిరి రూపం పూర్తిగా మారుతుందనే నమ్మకం, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధిపై దృష్టి పెట్టడంతో ఈ క్షేత్రానికి మంచి అవకాశాలు ఉన్నాయి, పుష్పగిరి అభివృద్ధి కోసం పుత్తా నరసింహారెడ్డి, ఆయన తనయుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చేస్తున్న కృషి ఫలిస్తే ఈ పవిత్ర క్షేత్రం నిజమైన దక్షిణ కాశీగా వెలుగొందుతుంది, మంచి పర్యాటక ప్లేస్ గా మారుతుంది, జిల్లా ప్రజల కోరిక నెరవేరుతుంది..

# సాగైనా పంటలకు ఇబ్బందులే

(మొదటి పేజీ తరువాయి)

పడుతున్నారు ఈ వర్షాలతో అనుకున్న సమయానికిరబీ సీజన్ పంటలను సాగు చేయలేకపోతున్నారుశుక్రవారంతెల్లవారుజాము వరకు కురిసినవర్షానికి రాజుపాళెం మండలంలో48.8మిమివర్షపాతంనమోదయింది పైతట్టు ప్రాంతాల నుంచి వచ్చిన వరద నీటితో మడువంక ఉధృతంగా ప్రవహించింది రాజు పాళెం-వెంగళాయపల్లె గ్రామాల మధ్య మడువంక కాజువేపై వరద నీరు ప్రవ హించడంతో ఇక్కడ రాకపోకలు నిలిచిపోయాయి అర్కటవేముల, అయ్యవారి పల్లె గ్రామాల వద్ద ఉన్న మడువంక వద్ద ఇదే పరిస్థితి నెలకొంది ఈ వంక వల ్లప్రొద్దుటూరు-ఆళ్లగడ్డ ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి ఆర్టీసీ బస్సు సర్వీసులను నిలిపివేశారు ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు నంద్యాల జిల్లా ఆపైతట్టు ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు కుందూనది ఉధృతంగా ప్రవహిస్తోంది జిల్లా సరిహద్దులోని రాజోలి ఆనకట్ట నుండి కుందూనదిలోకి 24,300 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. పుణ్యక్షేత్రమైనవెల్లాల సమీపంలోని కుందూనదిపై నిర్మించిన పాత వంతెన పై వరద నీరు ప్రవహించింది తాహశీల్దార్ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో రామనాథరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ మడువంక ఉధృతిని పరిశీ



లించారు గ్రామ రెవెన్యూ అధికారులు,పంచాయతి కార్యదర్శులు,గ్రామ సేవకు లకు పలుసూచనలు చేశారు మడువంక ఎక్కువ వరద నీటితో ప్రవహించడం వల్ల ఇక్కడ రాకపోకలకు అనుమతించకూడదని తెలిపారు గ్రామాల్లోఈ వర్షాల వల్ల పాత మట్టి మిద్దెలు కూలిపోయే అవకాశం ఉన్నందున అందులో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షితమైన ఇళ్ళల్లోకి వెళ్లాలని తెలపాలన్నారు ఎస్ఐ వెంకటరమణ ఆధ్వర్యంలో మడువంక వద్ద పోలీసు గస్తిని ఏర్పాటు చేశారు.

## త్వరితగతిన సమగ్ర భూ సర్వేను పూర్తిచేయండి

### జిల్లా పంచాయతీ అధికారిని జి. రాజ్యలక్ష్మి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో సమగ్ర భూ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని జి. రాజ్య లక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని సిబ్బంది, అధికారులకు దిశ దశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ఇంటి పన్ను వసూళ్లు పూర్తి చేయాలని అందుకు వీలుగా ఇళ్ల యజమానులకు డిమాండ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరి ఫోన్ నెంబర్లను నమోదు చేసుకొని వాట్సప్ ద్వారా మెసేజ్ లు పంపాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం, మంచినీరు, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరిగేటట్లు చూడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధికారి రహంతులయ్య, కడప స్వామిత్వ సిబ్బంది, ఇంజనీరింగ్, అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా మెలగాలి

### ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** యువత మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా మెలగాలని ట్రిపుల్ ఐటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ జె.దీప్తి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగంపై కలిగే అనర్థాలను డిజిటల్ లిటరసీ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థి వాలంటీర్లు ప్రభుత్వ కార్యాలయాల్లో పిచ్చి మొక్కలు, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు గోవర్ధన్, తిరుపతి రెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలు వ్యక్తిగత రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఏపీఎం, టీ.గంగాధర్




**కమలాపురం మేజర్‌న్యూస్:** డ్వాక్రాలో ఉన్న మహిళలకు బ్యాంకు వారు అందించే వ్యక్తిగత రుణాలు కూడా సద్వినియోగం చేసుకొని జీవన ప్రమాణాన్ని పెంపొందించుకోవచ్చునని ఏపీఎం గంగాధర్ తెలిపారు. శుక్రవారం కమలాపురం మండల సమాఖ్య 17వ వార్షిక మహా సభ సమావేశము స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశపు మందిరం నందు నిర్వహించారు. ఈ సమావేశంలో మండల సమాఖ్య 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రగతి గురించి అధ్యక్షురాలు చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలు మరియు గ్రామ సంఘాలు సమావేశాలు నిర్వహణ పనితీరు ఇతర అంశాలపై చర్చించాలన్నారు. నారీ శక్తి మరియు స్వయం సిద్ద పథకాల ద్వారా ఉమేన్ లేడ్ కింద ప్రతి మహిళకు వ్యక్తిగత రుణాలు పొంది జీవోనోపాదులు ఏ విదంగా మెరుగు పార్చుకోవాలో తెలియజేశామన్నారు. అలాగే పీఎంజేజే వై మరియు పి ఎం జె వై గురించి అవగాహన కలిగి ఉండాలని దాని వలన పొందే లబ్ధి గురించి డ్వాక్రా మహిళలకు వివరించామన్నారు అదేవిదంగా మండలసమాఖ్య కమిటీని గతంలో ఉన్నవారికి ఒక సంవత్సరం మాత్రమే పూర్తి అయినందున ఈ సంవత్సరం కూడా ఈ క్రింద కనబర్చిన వారినే అధ్యక్షులుగా కార్యదర్శులుగా కొనసాగాలని సభ్యులందరు ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షురాలుగా డి. సుమలత,కార్యధర్శిగా సుబ్బమ్మ, కోశాధికారిగా పాలకొండమ్మ, ఉపాధ్యక్షురాలుగా యస్. రహతున్,సంయుక్త కార్యదర్శిగా కె. సువర్ణను పథాధి కారులుగా కమిటీని ఎన్నుకున్నారు, ఈ సమావేశంలో ఎస్బిఐ ఏపీజీవీ మేనేజర్లు అన్నీ వివోల సభ్యులు, అందరూ వివోఏలు, అకౌంటెంట్, బుజ్జమ్మ, సిసిలు, కే సి ఓబయ్య, కుమార్ బాబు, ఓబులేసు, శ్రీనివాసులు రెడ్డి, సుజాత, రవిచంద్ర కుమార్, మరియు ఎల్‌సి ,సీసీ హాజరు కావడమైనది.

## లక్ష్మీపేట, బద్రిపల్లెలో డిటియఫ్ బృందం పర్యటన

### డిపియంవో నాగ శశిభూషణ్ రెడ్డి



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** చాపాడు మండల పరిధిలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని లక్ష్మీపేట, చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని బద్రిపల్లె సచివాలయంల పరిధిలో డిపిఎంవో నాగశశిభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని రకాల రికార్డ్స్, రిపోర్ట్స్, రిజిస్టర్స్ పైన రివ్యూ చేసినట్లు జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ అధికారి నాగశశి భూషణ్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగశశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ చాపాడు మండలంలోని నక్కలదిన్నె, బద్రిపల్లె సచివాలయాలలో వైద్య సిబ్బంది ఆరోగ్య సేవలు,ఆ సేవలు అంతర్జాలంలో నమోదు ప్రక్రియ, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలను, వైద్య సిబ్బంది నైపుణ్యతను పర్యవేక్షించి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా గణాంకాదికారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందుతున్న సేవల గురించి తెలుసుకొని వైద్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. జిల్లా ప్రోగ్రామ్ అధికారి నారాయణ మాట్లాడుతూ ప్రతి గర్భిణి మహిళలను, బాలింతలను అంతర్జాలంలో నమోదు చేయాలని నక్కలదిన్నె, బద్రిపల్లె వైద్య సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. డిపిహెచ్ ఎన్ శాంతిలత మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు, నిర్వహించే విధంగా అలాగే పాఠశాలలో, కాలేజీలలో చేయాలని తెలిపారు. రక్త హీనత లేకుండా, ఐరన్ పోలిక్ మాత్రలు అందచేయాలని ఆమె సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంఐఎస్ అధికారి రాజశేఖర్, ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ సుకన్య, సూపర్ వైజర్స్ టి.ప్రసాద్, భవాని, లక్ష్మీదేవి, బాబురెడ్డి, యంఎల్ హెచ్‌పిలు, ఎఎన్‌యంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, బాలికలు పాల్గొన్నారు

## వర్షాల వల్ల నీటిపాలైన మినుము పంట

### నష్టం వాటిల్లిందని పిట్టిగుంట రైతుల ఆవేదన



**కాశినాయన, మేజర్‌న్యూస్:** మండలంలోని పిట్టిగుంట ఓబులాపురం గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వేసిన మినుము, వరి పంట చేతికి అందలేదని రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల కలిగే పంట నష్టం. రైతుల కష్టాలకు దారితీసింది. ఇంతవరకు వేసిన పంటలలో ఉల్లిగడ్డలు, వరి, మినుము, మొక్కజొన్న, ఏ పంట కూడా చేతికి రాకపోయేసరికి రైతులు తీవ్ర బాధకు గురవుతున్నారు. ఒక పంటకు ఒక్క ఎకరాకు 30 ,000నుండి 50,000 వరకు పెట్టుబడి పెట్టిన చివరకు ఫలితం లేదని రైతులు కంటతడి పెట్టుకుంటున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అయిన రైతుల పక్షాన ఉండి న్యాయం చేయాలని వారు తెలిపారు. ఈ విషయం పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి ఒక్క రైతుకు ఈక్రాప్ చేయించి నష్టపరిహారం వచ్చే విధంగా ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలని తెలిపారు. కనీస పెట్టుబడి కైనా ప్రభుత్వం సహాయం చేయాలని వారు అన్నారు.

## వృత్తి విద్యార్థుల పారిశ్రామిక సందర్శన




**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో లెవల్-1 మరియు లెవల్-2 వృత్తి విద్యార్థుల కోసం పారిశ్రామిక సందర్శనను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. వొకేషనల్ ట్రైనర్ శ్రీ బోడిపల్లి తేజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్శన హెచ్డిఎఫ్సి బ్యాంక్ మైదుకూరులో జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇలియాస్ అహమ్మద్ అనుమతితో, ఇతర ఉపాధ్యాయులు మరియు వృత్తి శిక్షకుల సహకారంతో జరగింది. సందర్శన సందర్భంగా విద్యార్థులు బ్యాంకులోని వివిధ విభాగాలను పరిశీలించి, ఖాతాల నిర్వహణ, డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్, మరియు డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై అవగాహన పొందారు. బ్యాంకు అధికారులు విద్యార్థులతో చర్చలు జరిపి, బ్యాంకింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు మరియు అవసరమైన నైపుణ్యాల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆచరణాత్మక జ్ఞానాన్ని పెంపొందించి, వృత్తి సంబంధిత అవగాహనను విస్తరించింది. పాఠశాల నిర్వహణ శ్రీ బోడి పల్లి తేజ కార్యనిర్వహణను మరియు ఉపాధ్యాయ బృందం సహకారాన్ని అభినందించింది.

## గ్రామాలలో చేపట్టిన పారిశుద్ధ్య పనులు

### నేటి దినపత్రిక సూర్యకు స్పందన




**కలసపాడు, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గ్రామాలలో తెల్లపాడు వీధులలో ఇండ్ల దగ్గర నీళ్లు నిల్వ ఉండి తోడి పోసుకుంటున్నారు. ఈ విషయం నేటి దినపత్రిక సూర్య పత్రికలో వార్త రావడంతో వెంటనే స్పందించిన ఎంపీడీవో మరియు పంచాయతీ సెక్రెటరీ హుటాహుటిన తెల్లబాడు, తంబళ్లపల్లె, పాత్రమాపురం, పుల్లారెడ్డి పల్లె గ్రామాలలో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులను చేపట్టారు. అంతేకాకుండా పడిపోయిన గృహాలను కూడా సందర్శించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ వర్షం పడే సమయాలలో కరెంట్ పోల్స్ కింద కానీ, చెట్ల క్రింద కానీ ఉండవద్దని, పిడుగుపడే అవకాశాలు ఉన్నాయని వర్షాకాలంలో నీరు నిల్వ ఇండ్ల వద్ద ఉంచుకోవద్దని తద్వారా వచ్చే వ్యాధుల గురించి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కాశయ్య, ఎస్ డబ్ల్యూ పిసి వర్కర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా పార్టీ విజయానికి మైనార్టీలను సంఘటితం చేస్తాం

### జగన్మోహన్ రెడ్డి హయాంలోనే మైనార్టీల అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు

### మైనార్టీ నాయకులు నూరుల్లా. ఓ.రసూల్

**పులివెందుల మేజర్‌న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు మరియు మున్సిపల్ ఎన్నికలకు జిల్లా వ్యాప్తంగా మైనార్టీలను సంఘటితం చేసి పార్టీ విజయానికి కృషి చేస్తామని మైనార్టీ నాయకులు నూరుల్లా మరియు ఓ రసూల్ పేర్కొన్నారు. శుక్రవారం పులివెందులలోని ఎంపీ నివాసము నందు కలిసినటువంటి మైనార్టీ నాయకులతో రాబోవు స్థానిక సంస్థలు మరియు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి చర్చిస్తూ రానున్న ఎన్నికల్లో మైనార్టీలను సంఘటితం చేసి పార్టీ విజయానికి సమిష్టిగా పనిచేసే విధంగా ప్రణాళికల రూపొందించి అందర్నీ సమన్వయ పరుచుకుని పని చేయాలని పేర్కొన్నారు. సందర్భంగా మైనార్టీ నాయకులు నూరులా మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుండి మైనార్టీల సంక్షేమం కొనసాగగా జగన్మోహన్ రెడ్డి హయాంలో మరిన్ని అవకాశాలు కల్పిస్తూ మైనార్టీల అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించారని వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రానున్న స్థానిక మరియు మున్సిపల్ ఎన్నికలలో వైకాపా పార్టీ విజయమే లక్ష్యంగా మైనార్టీలను చైతన్య పరుస్తామన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి



వాణిజ్య విభాగ ప్రధాన కార్యకర్త రాయల్ బాబు జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూరుల్లా, అత్తాహర్ మరియు ఓ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గోడువర్ణనాతీతం

## ప్రతి రైతు సబ్సిడీ విత్తనాల కోసం ఎదురుచూపు - ఉల్లి రైతుల పరిస్థితి రోడ్డు పాలు

## రైతాంగానికి గిట్టుబాటు ధర లేక రైతులు జీవన విధానం ఆర్థిక పరిస్థితి

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** రైతుల గోడువర్ణనాతీతంగా ఉన్నది. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభమై నెల రోజులు అవుతున్న కూటమి ప్రభుత్వం సబ్సిడీ సెనగ విత్తనాలను పంపిణీ చేయలేని దుస్థితిలో ఉన్నది ఈ సమయానికి ప్రతి రైతు సబ్సిడీ విత్తనాల కోసం ఎదురుచూసి ఎదురుచూసి ప్రైవేట్ వ్యాపారస్తులు దగ్గర అధిక ధరకు తెచ్చుకోవడం జరుగుతుంది దీనివల్ల రైతులు ఎంతో ఆర్థిక భారంతో అప్పుల పాలవుతున్నారు ఇది ప్రభుత్వ వైఫల్యానికి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అంటున్నారు.ఏ అలాగే ఉల్లి రైతుల పరిస్థితి రోడ్డు పాలు అయినది ఉల్లి ధరలు పడిపోవడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో ఉల్లి రైతు గిట్టుబాటు ధర లేకపోవడం ఒక ఎత్తు అయితే అధిక వర్షాల వల్ల తడచిన పండిన పంటను ఆరబెట్టుకోవడానికి సరైన వసతులు లేక రోడ్డుపై ఆరబెట్టుకొని పట్టలు కప్పుకొని ఎన్నో నానా అవస్థలు పడుతున్నారు కనీసం సబ్సిడీలో ధాన్యాన్ని కప్పుకోవడానికి వాడే ప ట్టలు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందంటే ఆలోచించాలి. కనీసం అవి ఇచ్చినా కూడా రైతులకు కొంచెం ఊరట ఉంటుంది ప్రైవేట్ లో కొనడానికి అధిక ధరలు వల్ల ఇబ్బంది పడుతున్నారు ఈ విషయంలో జిల్లా వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా కొంచెం ఆలోచించాలి జిల్లాలో రైతాంగానికి గిట్టుబాటు ధర లేని కారణంగా రైతులు రోజురోజుకు వారి జీవన విధానం ఆర్థిక పరిస్థితి వెనుకకు తగ్గుతూ ఉన్నది గత 15 సంవత్సరాలుగా ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర లేదు ఉదాహరణకు బుడ్డ శనగ గత 17 సంవత్సరాలలో ఏ రోజు క్వింటాలుకు 7వేలకు మించి ధర లేదు కానీ రైతు శనగ పంటకు పెట్టాల్సిన ఖర్చులు అధికంగా పెరుగుతున్నాయి దానికి తగ్గట్టుగా ధాన్యం ధరలు లేవు ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు మేలు రైతులను నిర్లక్ష్యం చేయాల్సిన ప్రభుత్వాలు రైతులను నిర్లక్ష్యంగా చూస్తూ రైతు పక్షాన ఉండాల్సిన ప్రభుత్వాలు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారు ఇటు అరటి కానీ, చీని గాని, ఉల్లి గాని, నువ్వులు గాని, జొన్నలు గాని, బుడ్డ సెనిగ, ధనియాలు గాని, ఇలా జిల్లాలో వేసే ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర లేక రైతులు చాలా అప్పుల బాధలో కూరుకుపోయి ఆత్మహత్యలకు గురి అవుతున్నారు దయచేసి ప్రభుత్వాలను అప్పుల బాధలో కూరుకుపోయి ఆత్మహత్యలకు గురి అవుతున్నారు. ఇది కూటమి ప్రభుత్వ వైఫల్యానికి దగ్గరవుతున్నారని ప్రజలు రైతులు వాపోతున్నారు.

## పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కడప నగరంలోని 'పెన్నార్ 'పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లాలోని ఏ.ఆర్, సివిల్ విభాగం లోని కానిస్టేబుల్ నుండి ఎస్.ఐ స్థాయి వరకు సిబ్బంది పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది కి నేటి కాలంలో పోలీసుల విధినిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం యొక్క పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలను ఏ.ఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వరరావు లు పర్యవేక్షించారు.

## వల్లూరు..ప్రభుత్వ కార్యాలయాలలో వర్షం కష్టాలు

### పిహెచ్ సి తోపాటు, విద్యా, వ్యవసాయ, వెలుగు, ఉపాధి కార్యాలయాలు

### కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేపిస్తాం - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..







**వల్లూరు మేజర్‌న్యూస్ :** వర్షాల కారణంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పైకప్పులు కారిపోవడం వల్ల అధికారులు, సిబ్బంది, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, స్థానికుల నుంచి విషయం తెలుసుకున్న కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి వెంటనే స్పందించి శుక్రవారం వల్లూరు మండలంలోని పలు కార్యాలయాలను పరిశీలించారు, ఈ సందర్భంగా వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (%ూఎ%)తో పాటు మండల విద్యాశాఖ కార్యాలయం, అగ్రికల్చర్ కార్యాలయం, వెలుగు కార్యాలయం, ఉపాధి కార్యాలయం వంటి కీలక శాఖల్లో వర్షపు నీరు లోపలికి పైకప్పులు కారిపోవడం వంటి సమస్యలను ఎమ్మెల్యే ప్రత్యక్షంగా గమనించారు, విద్యాశాఖ కార్యాలయంలో సిబ్బంది వర్షంలో తడుస్తూ ఫైల్స్, సిస్టమ్స్ కాపాడే పరిస్థితి కనిపించగా, వ్యవసాయ కార్యాలయంలో రికార్డులు, పరికరాలు తడవడం వంటి సమస్యలు ఉన్నాయని ఆయన గుర్తించారు, వెలుగు మరియు ఉపాధి కార్యాలయాల్లో కూడా సిబ్బంది పనులు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించే ప్రతి ప్రభుత్వ కార్యాలయం సక్రమంగా పనిచేయడం అవసరం, ఇక్కడ కనిపించిన సమస్యలను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాను, డీఎంఎఫ్ నిధుల ద్వారా అన్ని కార్యాలయాల మరమ్మతులు త్వరితగతిన పూర్తి అయ్యేటట్లు చూస్తా మన్నారు, ఇది ప్రజల ప్రభుత్వం ప్రతి కార్యాలయం ప్రజల మేలు కోసం, వారి అవసరాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూస్తాం, ప్రత్యేకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గురించి మాట్లాడుతూ రోజూ వందలాది మంది రోగులు సేవలు పొందే హాస్పిటల్‌లో నీరు కారిపోవడం అసహజం, త్వరితగతిన మరమ్మత్తులు చేపించి రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పిస్తామని పేర్కొన్నారు, ప్రజలకు మేలు చేయడమే మా లక్ష్యం అన్ని విధాలుగా అన్ని సౌకర్యాలు కలిగిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, మండల తహసీల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో రఘురాం, ఈఓపిఆర్డి శ్రీధర్, డాక్టర్ ఫణీంద్ర, ఎస్సై పెద్ద ఓబన్న, ఎంఈఓ ఎస్ కరిముల్లా, వ్యవసాయ సుబ్బన్న, వెలుగు యామిని పూర్ణిమ, ఏపీవో సుధారాణి, వారితోపాటు టీడీపీ నాయకులు మామిళ్ళ చెన్నారెడ్డి, పుత్తా ఈశ్వర్ రెడ్డి, కొప్పల చిట్టిబాబు, మద్దూరి సురేష్, మధుసూదన్ రెడ్డి, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, తార, అబ్దుల్ రసూల్, శ్రీధర్ రెడ్డి, ఇసుకపల్లి వెంకటసుబ్బారెడ్డి, భాస్కర్, వేదారెడ్డి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## బస్సు ప్రమాద ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది

### టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్కు చెందిన బస్సు బైకును ఢీకొని అగ్ని ప్రమాదానికి గురైన సంఘటనలో 20 మంది మరణించడం దిగ్భ్రాంతికి గురిచేసిందని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి శుక్రవారం మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం త్వరగా స్పందించి గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తుందని, మృతుల కుటుంబాలకు, గాయపడ్డ వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారాన్ని ప్రకటించాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు గాయపడ్డ వారికి అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించాలని, మృతుల కుటుంబాలకు సహకారం అందించాలని అధికారులను ఆదేశించారని చెప్పారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన సప్తహ పఠనం



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం ఈ కొత్తపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం మొదటి రోజు భక్తిశ్రద్ధలతో ఘనంగా భాగవత సప్తహ పఠనం పులివెందుల భాగవత సమాజం నిర్వహణదాతల ఆధ్వర్యం లో దిగ్విజయంగా కొనసాగింది .ఈకార్యక్రమంలో భాగంగా కోదండరామస్వామి ఆలయంలో కార్తీక మాసం శుక్రవారం పురస్కరించుకొని ఉదయాస్తమానం ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన రామకోటి భజన తదితర పూజ కైకర్యాల అనంతరం కోదండరామస్వామి ప్రత్యేక అలంకారంలో దర్శనమివ్వగా కోదండ రామనామ స్మరణతో ఆలయ ప్రాంగణాలు మారు మోగాయి. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగవత సమాజ నిర్వాహకులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజీ వద్ద హిందూ సంఘాల నిరసన



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన సంఘటనపై శుక్రవారం హిందూ సంఘాలు భారీగా ఆందోళన వ్యక్తం చేశాయి. అయ్యప్ప మాల ధరించిన ఒక విద్యార్థిని పై కళాశాల యాజమాన్యం ఫైన్ విధించి బయటకు పంపిన ఘటనపై ఆగ్రహం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో బీజేపీ, బిజెవైఎం, జనసేన, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు మరియు కార్యకర్తలు కడప ఆర్టీవో కార్యాలయ సమీపంలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల వద్దకు చేరుకొని ముట్టడి చేపట్టారు.తరువాత హిందూ సంఘాల ప్రతినిధులు కళాశాల ప్రిన్సిపాల్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థిని ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ క్షమాపణలు తెలిపారు. అయ్యప్ప మాల ధరించిన విద్యార్థులకు కళాశాలలో ప్రవేశం నిరాకరించబోమని భరోసా ఇచ్చారు.అలాగే ఈ వివాదానికి కారణమైన హెచ్ఓడీపై చర్యలు తీసుకుంటామని నవంబర్ 1వ తేదీ లోపు ఆమెను పదవి నుంచి తప్పిస్తామని ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు. నిర్ణీత సమయానికి చర్యలు తీసుకోకపోతే మళ్లీ ముట్టడి చేపడతామని హిందూ సంఘాల నాయకులు హెచ్చరించారు.

### పులివెందుల నుండి అరుణాచలంకు ఆర్టీసీ బస్సు సర్వీస్

## భక్తులందరూ సద్వినియోగం చేసుకోండి

## పులివెందుల డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కార్తీకమాసంలో పులివెందుల డిపో నుంచి అరుణాచలం క్షేత్ర గిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఏ. ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 26వ తేదీన, నవంబర్ నెల 02,09 మరియు 16 తేదీలలో పులివెందుల నుండి ఉదయం 07:00 గంటలకు అరుణా చలం క్షేత్రానికి బస్సు బయలుదేరుతుందని,నవంబర్ 4వ తేదీ కార్తీక పౌర్ణమి రోజున ఉదయం 07:00 గంటలకు పులివెందుల డిపో నుండి ప్రత్యేక బస్సు అరుణాచల క్షేత్రానికి నడుపుతున్నట్లు వివరించారు. పులివెందుల నుండి అరుణాచల క్షేత్రానికి సూపర్ లగ్జరీ బస్సుకు రానుపోను చార్జి 1200/ రూపాయలు గా నిర్ణయించినట్లు తెలిపారు.మరియు కార్తీక మాసంలో ప్రతి సోమవారం అనగా అక్టోబర్ నెలలో 26వ తేదీ నవంబర్ నెలలో 02,09 మరియు16వ తారీకు లలో ఉదయం 6:30 గంటలకు శ్రీశైలానికి ఒక స్పెషల్ సర్వీస్ అల్ట్రా డీలక్స్ ఆపరేట్ చేస్తున్నాము రాను పోను చార్జి 1280/ రూపాయలు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాష్ట్ర ఎన్జీజీవో ఎస్ నాయకులను కలిసిన జిల్లా నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఎన్జీజీవోఎస్ అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ ని కడప జిల్లా ఎన్జీజీవో ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లా సెక్రటరీ నిత్యపూజయ్య, కోశాధికారి శ్రీనివాసులు, సహాయ అధ్యక్షులు తిమ్మారెడ్డి ఉపాధ్యక్షులు సిద్దయ్య, బాలపుల్లయ్య,పోలీరెడ్డి జాయింట్ సెక్రటరీ పద్మానాభ రావు. రాజశేఖర్ కలిసి రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. డి.వి. రమణ తొలిసారిగా కడప జిల్లా వచ్చిన శుభ సందర్భంగా కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వారికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులకు ఒక డి ఏ మంజూరు చేయించినందుకు కడప జిల్లా ఎన్జీజీవోఎస్ పక్షాన కృతజ్ఞతలు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 నవంబర్ 1 నుండి అమల్లోకి వచ్చేలా ఉద్యోగులకు ఒక డీఏ (డియర్‌నెస్ అలవెన్స్) మంజూరు చేసింది. ఈ నిర్ణయం దీపావళి పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేత తీసుకోబడింది. ఇది ఉద్యోగులకు ఒక మంచి వార్త, మరియు ఈ పెంపుదల వారి జీతాల్లో నవంబర్ నెల నుండి జమ అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ శ్రీజగదీష్ రావు , రాష్ట్ర సెక్రటరీ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలి

### లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు దేవర శ్రీకృష్ణ



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** ప్రయాణికులతో హైదరాబాద్ నుండి బెంగు ళూరు వెళ్తున్న ఓల్వో బస్సు కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ప్రమాదానికి గురై మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, ఈ సంఘటన పై తీవ్ర దిగ్భ్రాంతి ని వ్యక్త పరిచారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఘోర ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ క్షతగాత్రులకు వెంటనే నాణ్యమైన వైద్యం అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే తగిన ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఆయన కోరారు.

# చెత్త నుంచి సంపద

**– కడప నగరపాలక సంస్థ,,, ఐటిసి మధ్య అవగాహన ఒప్పందం – జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు**

**– స్వచ్ఛ మిత్ర సభ్యులకు శిక్షణ తరగతులు ప్రారంభం – కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాధవి రెడ్డి**

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ ను చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాల మొదలయ్యాయి. తడి, పొడి చెత్త ఇతర వ్యర్థాల తరలింపు లేకపోవడంతో డంపింగ్ యార్డ్ లో గుట్టలుగా వ్యర్థాలు పెరగబోతున్నాయి. వీటిని యార్డ్ నుంచి బయటికి తరలించడం కడప నగరపాలక సంస్థకు ఆర్థికంగా భారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశాలతో వాటిని తరలించేందుకు నగరపాలక సంస్థ, ఐ టి సి సమస్త మధ్య అవగాహన ఒప్పందం మొదలైంది. జిల్లాలో ప్రయోగాత్మకంగా కడప నగరపాలక సంస్థ పరిధిలో ఈ విధానం అమలు చేయనున్నారు. శుక్రవారం కడప నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఐటిసి బృందం హెల్త్ ఆఫీసర్, సానిటరీ సెక్రటరీలకు , స్వచ్ఛ మిత్ర సభ్యులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు.. నగరపాలక సంస్థ పరిధిలోని మొత్తం 50 డివిజన్లో దాదాపు 3,50,000 వేల మంది జనాభా ఉన్నట్లు తెలుస్తుంది. వీరి ద్వారా రోజుకు 250 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నట్లు నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. తడి పొడి చేతపై నగరపాలక సంస్థలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల్లో అవగాహన పెంచుతారు. అందులో ఐటిసి ప్రతినిధులు భాగస్వాములు అవుతారని తెలుస్తుంది. తడి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చి ఆదాయ వనరులను పెంచుకునే దిశగా ప్రయత్నిస్తారు. నగరపాలక సంస్థ ప్రజా ఆరోగ్య అధికారి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు చెత్త నిర్వహణపై నగరపాలక సంస్థ, ఐటిసి మధ్య ఒప్పందం చేసుకున్నామని చెప్పారు.

## ఐ టి సి శిక్షణ కార్యక్రమంలో

కడప నగరపాలక సంస్థ ఐటిసి మధ్య జరిగిన ఒప్పందం కార్యక్రమంలో తడి పొడి చెత్త పై స్వచ్ఛమిత్ర సభ్యులకు శుక్రవారం శిక్షణ తరగతులు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవి రెడ్డి కమిషనర్ మనోజ్ రెడ్డి, ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ రమేష్ పాల్గొన్నారు. శిక్షణా తరగతులు ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కడప నగరాన్ని చెత్తరహిత నగరంగా చూసేందుకు చేసిన ప్రయత్నం ఫలించిందని గత పాలకుల పరిపాలనలో కడప నగరంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పల దర్శనం ఇచ్చేయవని ఆమె తెలిపారు. ఐటిసి ఒప్పందంతో ఇకనుండి కడప నగరంలో ఎక్కడ చెత్తకుప్పలు కనపడే అవకాశం ఉండదని వీటికి తోడు ప్రజల సహకారం కూడా తప్పనిసరిగా ఉండాలని వారు నివసించే ప్రాంతాలలో చెత్తను కాలువలో వేయడం కానీ రోడ్లమీద వేయడం కానీ చేయకూడదని వీటివల్ల




తీవ్రమైన నష్టం వాటిల్లడంతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. ఇకమీద చెత్తతో సంపదను సృష్టించేందుకు ఐటిసి బృందం అవగాహన కార్యక్రమాలు చేపడతారని ఆమె తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ కొన్ని వ్యర్థాలు ప్రమాదకరమైనవిగా ఉండటంతో పర్యావరణానికి హాని కలిగిస్తాయి కాబట్టి వ్యర్థాలను వేరు చేయడం ద్వారా ఈ ప్రమాదకర వ్యర్థాలను సురక్షితంగా పారవేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నగరపాలక సంస్థ ఐటీసీ ఒప్పందం జరగడం చాలా సంతోషకర విషయం అన్నారు. వీరి సేవలను సద్వినియం చేసుకొని కడపను సుందర నగరంగా తయారు చేసుకునేందుకు ప్రజల సహాయ సహకారాలు ఎంత అవసరమని తెలిపారు. అనంతరం ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ కడప జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కంటే ముందుగా నగరపాలక సంస్థకు ఐపిసికి ఒప్పందం జరగడం ఒక మంచి అవకాశం అని అన్నారు. నగర ప్రజలు వారింట్లో ఉత్పత్తి చెత్తను వేరు చేయడం వల్ల రీసైక్లింగ్ ప్రక్రియ సులభతరం అవుతుందని ప్లాస్టిక్ పేపర్ వంటి వాటిని వేరు చేయడం ద్వారా వాటిని సమర్థవంతంగా రీసైకిల్ చేయవచ్చు అన్నారు. వ్యర్థాలను వేరు చేయడం వల్ల భూమి నీరు గాలి కాలుష్యాన్ని తగ్గించవచ్చు వేరు చేయని వ్యర్థాలు కలిసిపోయినప్పుడు అవి భూమిని కలుస్తాం చేసే ప్రమాదకర రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి వీటివల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలు బారిన పడతారని ఆయన గుర్తు చేశారు. స్వచ్ఛమిత్ర సభ్యులు శిక్షణా తరగతులను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని ప్రతి ఒక్కరికి తడి పొడి హానికరమైన చెత్త పై నగర ప్రజలకు అవగాహన కల్పించి చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిసి బృందం సభ్యులు, సానిటరీ సెక్రటరీలు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, స్వచ్ఛమిత్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మందు బాబులకు జైలు శిక్ష, జరిమానా.. కలసపాడు ఎస్.ఐ తిమోతి.

**కలసపాడు మేజర్‌న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురు మందు బాబులకు కోర్టు జైలు శిక్ష జరిమానా విధించినట్లు కలసపాడు ఎస్సై తిమోతి తెలిపారు. ఇటీవల కలసపాడు లో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించగా మోను కుమార్ తండ్రి దశరథ్ సింగ్, సయ్యద్ సైదుమియా తండ్రి సమీర్ సాబ్, కమలాపురం ప్రసాద్ తండ్రి చిన్నయ్య లు మద్యం సేవించి పోలీస్ ల తనిఖీ లో పట్టుబడ్డారు. వీరిని బద్వేల్ కోర్టులో హాజరు పరచగా కోర్టు మోను కుమార్ కు 7 రోజులు జైలు శిక్ష, సయ్యద్ సైదు మియాకు 3 రోజుల జైలు శిక్ష,కమలాపురం ప్రసాద్ కు రూ .10000 వేల రూపాయల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే తీవ్ర కఠిన చర్యలు ఉంటాయని కలసపాడు ఎస్సై తిమోతి హెచ్చరించారు. వాహనదారులు మద్యం సేవించకుండా జాగ్రత్తగా ప్రయాణం చేయాలని కలసపాడు ఎస్సై తిమోతి తెలిపారు



## టి.ఎన్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో వై. వి. యు విద్యార్థుల నిరసన

## విద్యార్థి నాయకులను చుట్టుముట్టి నిర్బంధించిన పోలీసులు

**పెండ్లిమర్రి, వై.వి.యు. మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయంలోని ప్రధాన ద్వారం వద్ద టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ వైవీయూ అధ్యక్షుడు భరత్ సింహా మాట్లాడుతూ వైవీయూలో ప్రత్యేక ఆరోగ్య కేంద్రం ఉన్నా అందులో గత రెండు నెలలుగా మందులు లేవని, అనారోగ్యం బారిన పడిన విద్యార్థులు ఆపసోపాలు పడి కడప నగరానికి వెళ్లి సొంత ఖర్చులతో వైద్యం చేయించుకొని మందులు కొనవలసిన దుస్థితి నెలకొందన్నారు. వసతి గృహాల్లో మొత్తం నాలుగు మెస్ లు అందుబాటులో ఉండగా విద్యార్థులకు కేవలం రెండు మెస్ లు మాత్రమే వాడుకలో ఉన్నాయని మిగిలినవి కూడా త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. మెస్ కు విద్యార్థులు ఏడు రోజులు కంటే ఎక్కువ రోజులు హాజరు కాకున్నా పూర్తి మెస్ బిల్ వేస్తున్న నిబంధన తొలగించాలని తెలిపారు. వసతి గృహాలు, మెస్ పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రత వలన పలు వ్యాధులు వ్యాపిస్తున్నాయని కనీసం స్నానపు గదులలో కుళాయిలు, తలుపులు కూడా లేవని తెలిపారు. గ్రంథాలయానికి, ఆర్ట్స్ కామర్స్ భావనానికి మరియు వసతి గృహాలకు వైపై



సదుపాయం కల్పించకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. వర్సిటీలోని సమస్యలపై విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పెండ్లిమర్రి సీఐ సి. దొర విద్యార్థి నాయకులకు వర్సిటీ అధికారులకు రాజీ కుదిర్చే ప్రయత్నం చేశారు. రిజిస్ట్రార్ ఆఫీసులో చర్చలు విఫలం కావడంతో త్వరలో అన్ని విద్యార్థి సంఘాలతో కలసి ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కిషోర్, గంగన్న, సాయి కృష్ణ, ఉమర్ భాషా, బెంజమిన్, రాకేశ్, నవీన్, ప్రభు, గణేష్, షరీఫ్ పాల్గొన్నారు.

# విద్యార్థులలో ప్రత్యేక నైపుణ్యాన్ని తెలుసుకునేందుకే మాస్టర్ ఓరేటర్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులలో ప్రత్యేక నైపుణ్యాన్ని తెలుసుకునేందుకే నారాయణ విద్యాసంస్థల తరపున మాస్టర్ ఓరేటర్ కార్యక్రమం రూపొందించామని నారాయణ విద్యాసంస్థల ఆర్ అండ్ డిహెడ్ భారతి తెలిపారు. శుక్రవారం స్థానిక రాయల్ కౌంటీ రిసార్ట్ నందు నారాయణ విద్యాసంస్థల వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మాస్టర్ ఓరేటర్ సీజన్ 6 కడప జోనల్ 2 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల తరపున ప్రొద్దుటూరు 6 బ్రాంచ్ ల నుండి మాస్టర్ ఓరేటర్ సీజన్ 6 జిల్లా స్థాయి ఫైనల్ కార్యక్రమం నిర్వహించామన్నారు. కడప జోన్ 2 నుంచి బ్రాంచ్ లెవల్ పూర్తి అయిన 84 మంది విద్యార్థులు జోనల్ లెవల్ కు వచ్చారని తెలిపారు. విద్యార్థులలో వున్న ప్రత్యేక నైపుణ్యాన్ని తెలుసుకునేలా ఈ కార్యక్రమం రూపొందించామని వివరించారు. ప్రతి విద్యార్థిని అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే కార్యక్రమం లక్ష్యం అని తెలిపారు. విద్యార్థికి ఇష్ట వున్న రంగంలో వారిని తీర్చిదిద్దడమే నారాయణ విద్యాసంస్థల లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి మాట్లాడుతూ 1 నుండి 5వ తరగతి చిన్నారులలోని సృజనాత్మకత, నైపుణ్యం వెలికితీసే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు.స్పీకర్ అంటే వారికి తెలిసిన విషయాన్ని తెలపడమని, ఆరేటర్ అంటే పరిస్థితులకు తగిన విధంగా మాట్లాడటమని, స్పీకర్ లను ఎలాగైనా తయారు చేయవచ్చు కానీ ఆరేటర్ లను తయారు చేయడం కష్టతరమని వివరించారు. చిన్నారులను అన్ని రంగాలలో రాణించేలా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు పారిశుధ్యం పై చిన్ననాటి నుండే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రముఖ చైల్డ్ సైకాలజిస్టు డాక్టర్ రుక్సానా హసన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో కీలక పాత్ర తల్లిదే అని తెలిపారు. ప్రతి ఒక్కరికీ తల్లి ప్రథమ గురువు అని, ఆమె తన చిన్నారులకు పాఠశాలకు రాకముందే మనకు చాలా విషయాలు నేర్పుతుందన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తల్లి పాత్ర కీలకమని తెలిపారు. ప్రస్తుతం వున్న ఆధునిక సాంకేతికతను అనుసరించి విద్యార్థులు అన్ని బాషాలు నేర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయులు వారి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటారని, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తప్పనిసరిగా ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని వివరించారు. విద్యార్థులకు క్రమశిక్షణ, సమయ పాలన ఉపాధ్యాయులు తొలిగా నేర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్స్ శివవీరన్, శ్రీనివాసులు, కడప జోన్ 2 ప్రిన్సిపాల్స్, కో ఆర్డినేటర్లు స్టాప్ స్కిల్స్ ఆర్డి సంతోష్, నారాయణ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజం పట్ల
## అవగాహన కలిగి ఉండాలి




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్)వాలంటీర్ల ఆధ్వర్యంలో కళాశాల కరస్పాండెంట్ డా. డి.ఎల్ రవీంద్రారెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే వల్లి నిర్వహణలో ఎన్ఎస్ఎస్ ఆచార్య ఎన్ వెంకట్రాంరెడ్డి,డాక్టర్ రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్ర శేఖర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గురు స్వప్న ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ను నిర్వహించడం జరిగింది అందులో భాగంగా నేడు విద్యార్థులకు కెరియర్ గైడెన్సి అంశాల పట్ల స్థానిక సచివాలయ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగలక్ష్మి శ్రీజరాణి ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు కెరియర్ గైడెన్సీ అంశాలను వివరించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీజరాని,నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు మహిళలు సమాజంలో పలు అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెడు ప్రభావాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఏదైనా సమస్య వస్తే స్థానికంగా ఉన్నటువంటి అధికారులకు తెలియ చెప్పాలని శ్రీ శక్తి యాప్ ప్రతి మహిళ ఉపయోగించుకోవాలి అని మహిళ రక్షణ కోసం 181 నంబర్ ను చిన్నపిల్లల రక్షణ కొరకు 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించిన వెంటనే సంబంధిత అధికారులు మీకు రక్షణ కలిగిస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉష,బాల సుబ్బయ్య,వీర లక్ష్మి,శారద, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# వాగ్దేవి అధ్యాపకులు గోపిరెడ్డి<br>భువనేశ్వర రెడ్డికి గౌరవ డాక్టరేట్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** వాగ్దేవి అధ్యాపకులు గోపిరెడ్డి భువనేశ్వర రెడ్డికి మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ అండ్ కామర్స్ అఫైర్స్ కు సంబంధించిన హెల్పింగ్ భారత్ న్యూఢిల్లీ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. స్థానిక బొల్లవరానికి చెందిన గోపిరెడ్డి రామ చంద్ర రెడ్డి, లీలావతి ప్రథమ కుమా రుడు భువనేశ్వర రెడ్డి వాగ్దేవి కాలేజీ ఈఈఈ విభాగం లో అధ్యాపకునిగా పని చేస్తు న్నాడు. ఇతనికి సామాజిక సేవకు సం బంధించి మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ అండ్ కామర్స్ అఫైర్స్ కు సంబం ధించిన హెల్పింగ్ భారత్ న్యూఢిల్లీ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఇతను ఇండియన్ రెడ్ క్రాస్ జీవిత సభ్యునిగా ఉన్నారు. కడప జిల్లా డివిజనల్ రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అతని తల్లిదండ్రులు, బంధు మిత్రులు,కళాశాల మేనేజ్మెంట్, అధ్యాపక బృందం, మిత్రులు అభినందనలు తెలిపారు.

# నేడు గుడిపాడు గ్రామంలో<br>సప్తశక్తి సంగం

### – మండలంలోని మహిళలందరూ హాజరుకావాలి
### – ప్రబంధకారిని మరియు ఆచార్య బృందం

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలోని శ్రీరామ కళ్యాణ మండపం కొత్త రామాలయం ప్రాంగణమునందు నేడు శనివారం సాయంత్రం మూడు గంటల నుండి ఐదు గంటల వరకు శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో సప్తశక్తి సంగం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రబంధకారిని యు ఆచార్య బృందం వారు తెలిపారు. నేడు జరుగు కార్యక్రమానికి అధ్యక్షులు ఇండ్ల భాగ్యలక్ష్మి రిటైర్డ్ లెక్చరర్ , ముఖ్య వక్తగా విజయ భారతి సాయని జాతీయ ఉమెన్ రైట్స్ కమిషనర్ నెంబర్ న్యూఢిల్లీ అనువారు పాల్గొని ప్రసంగించునని తెలిపారు. కావున మండలంలోని మహిళలందరూ నేడు సాయంత్రం మూడు గంటలకు గుడిపాడు గ్రామానికి రావలసిందిగా తెలియజేశారు.

# రైతులకు రాయితీ విత్తనాలను అందచేయాలి

### – అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతులకు సబ్సి డీతో నాణ్యమైన విత్తనపు శన గలను వెం టనే అందించాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి కోరారు. శుక్రవారం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు 50 శాతం సబ్సిడీతో శనగలను వెంటనే ఇవ్వాలనన్నారు. వైయస్సార్ కడప జిల్లాలోని ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం, మైదుకూరు నియోజకవర్గాలలో ఈ రబీ సీజన్లో 2 లక్షల ఎకరాలలో శనగ పంట సాగు చేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని, రైతులకు ఇప్పటివరకు రాయితీతో కూడిన శనగలను ఇవ్వకపోవడం డబుల్ ఇంజన్ సర్కార్ గా చెప్పుకునే కూటమి ప్రభుత్వానికి వ్యవసాయం పైన ఏ విధమైన శ్రద్ధ ఉన్నదో అర్థమవుతోందని, రైతుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర కమిటీ వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం రబీ సీజన్లో రైతులకు కావలసిన శనగలు, మినుములు, నువ్వులు , ఇతర అన్ని రకాల విత్తనాలను 50 శాతం సబ్సిడీతో అందించాలన్నారు.జిల్లాకు కేటాయించిన 37,771క్వింటాళ్ళ విత్తనపు శనగలు రైతులకు ఏమాత్రం సరిపోవని, రైతులు ప్రైవేట్ వ్యాపారుల దగ్గర నాసిరకం విత్తనాలను కొని నష్టపోకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన, జిల్లా అధికార యంత్రాంగం పైన, వ్యవసాయ అధికారుల పైన ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లాకు కేటాయించిన విత్తనపు శనగలు ఏమాత్రం సరిపోవని ప్రస్తుత కేటాయింపుకు సమానంగా అదనపు కేటాయింపు శనగలు జిల్లాకు వస్తే తప్ప రైతులకు సరిపోవని, రైతులకు అవసరమైనంత మేరకు 50 శాతం సబ్సిడీతో శనగలను, ఇతర విత్తనాలను, ఎరువులను అందించాలని కోరారు. అలాగే జిల్లాలో మినుము పంటను చాలా మండలంలో రైతులు సాగు చేశారని, ఇటీవల కురుస్తున్న వర్షాలకు మినుము పంట కూడా పూర్తిగా దెబ్బతిన్నదని, రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో మినుము విత్తనాలు పంపిణీ చేయాలని, అలాగే జిల్లాలోని పెద్ద బళ్ళారి ఉల్లి వేసిన రైతులందరికీ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రెడ్డి సంఘం అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# సాగునీటి సలహా మండలి సమావేశంలో<br>కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** తుంగభద్ర హెచ్.ఎల్.సీ. సాగునీటి సలహా మండలి సమావేశంలో తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగారాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ,రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, జలవనరుల శాఖ అధికారులతో కలిసి తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ,రాయలసీమలో త్రాగునీటి అవసరాలు, రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని సమావేశంలో చర్చించాను. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనీటి చౌర్యం, వృథా, అనధికార వాడుకలను అరికట్టడమే కాకుండా, నీటిని పొదుపుగా వాడుతూ ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని మారెడ్డి జోగిరెడ్డి సూచించారు.ప్రతి చుక్క నీరు ప్రజల ప్రాణాధారం దాన్ని సద్వినియోగం చేయడం మనందరి బాధ్యత అని తెలిపడం జరిగింది. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

# మహర్షి స్కూల్ మీద ప్రజా ప్రయోజన<br>వ్యాజ్యం వేశారా తెలపండి

### – టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గతంలో తెలిపిన విధంగా మహర్షి స్కూల్ మీద ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారా లేదో స్పష్టం చేయాలని టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక టిబి రోడ్డులోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో మాజీ ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి బొల్లవరం మహర్షి విద్యా మందిరం అన్యాక్రాంతం అవుతోందని, దాన్ని అడ్డుకోవడం కోసం తాను పిల్ వేయనున్నానని తెలిపారని, మరి ఇంతవరకు ఆ పిల్ వేశారో లేదో తెలపాలన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైసీపీ పార్టీ నేతలు గతంలో అసాంఘిక కార్యక్రమాలకు కేర్ ఆఫ్ అడ్రస్ అన్నారు. డిఎడబ్ల్యూ కాలేజీ విషయంలో గతంలో ఆయన ఎమ్మెల్యే గా ఉన్నపుడే డబ్బు చేతులు మారిందని గుర్తు చేశారు. డిఎడబ్ల్యూ కాలేజీ, మహర్షి స్కూల్ సంబంధించి ప్రొద్దుటూరు ప్రజలకు త్వరలో రాచమల్లు పాత్ర పై వివరాలు వెల్లడిస్తానని స్పష్టం చేశారు. విద్యా సంస్థల కు దానం చేసిన భూములు కాజేసి వ్యక్తి తనను అమర్యాదగా మాట్లాడటం సరికాదన్నారు. ఇటువంటి విమర్శలు మాని రాచమల్లు ఎందుకు ఓటమి పాలు అయ్యారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు.

## వర్షాకాలంలో కరెంటుతో జాగ్రత్త



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం అల్పపీడనం నేపథ్యంలో ప్రజలు విద్యుత్ తో జాగ్రత్తగా వుండాలని అధికారులు సూచిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కొన్నిచోట్ల రోజంతా చిరుజల్లుల నుంచి మోస్తారు వానలు పడుతున్నాయి. దీంతో.. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇది ఇలా ఉంటే.. వర్షం కారణంగా ఇల్లు మొదలు అన్ని ప్రాంతాలూ తడి ఉంటాయి. దీని వల్ల విద్యుత్ షాక్ తగిలే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, ఇంట్లో ఉన్నవారు కూడా కరెంట్ విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. లేదంటే.. ప్రాణాలకే ప్రమాదం సంభవిస్తుందని హెచ్చరిస్తున్నారు. మరి.. కరెంట్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో ఇప్పుడు చూద్దాం. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లిన వారు రోడ్ల పక్కన ఉండే కరెంటు స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరకు వెళ్లకూడదు. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ముట్టుకోకూడదు. టచ్ చేస్తే కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.పొలాలకు వెళ్లే వ్యవసాయదారులు.. తడిసిన చేతులతో స్టార్టర్‌లు, మోటార్లను అస్సలే ముట్టుకోకూడదు.విద్యుత్ లైన్‌లకు తగులుతున్న చెట్లను తాకకూడదు. ఒకవేళ విద్యుత్ లైన్‌లకు చెట్ల కొమ్మలు తగిలితే.. మీ ఏరియాలో విద్యుత్ లైన్‌మెన్‌కి తెలియజేయాలి.ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడానికి పార్కులు, స్టేడియాలకు వెళ్లే వారు.. అక్కడ విద్యుత్ స్తంభాలను ముట్టుకోకూడదు. చాలా మంది ఇంట్లో తడి చేతులతో స్విచ్ బోర్డ్‌ను ముట్టుకుంటుంటారు. ఇలా అస్సలు చేయకూడదు. ఇంకా కరెంట్‌కు సంబంధించిన ఏ వస్తువులను తడి చేతులతో ఆన్ చేయకూడదు. అలాగే ఇంటి బయట వెలుతురు కోసం ఏర్పాటు చేసిన లైట్‌లు వర్షంలో తడవకుండా చూసుకోవాలి.చిన్నపిల్లలను కరెంట్‌తో నడిచే వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి.అపార్ట్ మెంట్ నుంచి సాధారణ గుడిసె వరకు.. ఎలాంటి ఇళ్లలో ఉంటున్నవారైనా సరే.. ఉతికిన బట్టలను ఇనుప తీగలపై ఎట్టి పరిస్థితుల్లో ఆరేయకూడదు. ఈ వానలకు ఎక్కడో ఒకచోట నుంచి ఇనుప తీగలకు కరెంట్ పాస్ అయ్యే అవకాశం ఉంటుంది. ఇలా దుస్తులు ఆరేసి ఇప్పటి వరకు ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఇనుప తీగలపై దుస్తులు ఆరేయకూడదని సూచిస్తున్నారు.రోడ్డుమీద, నీటిలో విద్యుత్ తీగ పడి ఉంటే వాటిని తాకకూడదు. అలాగే వాటి మీదు నుంచి వాహనాలను నడపరాదు. వైర్‌లు తెగిపడితే సమీప విద్యుత్ సిబ్బందికి లేదా కంట్రోలు రూం నంబర్లకు ఫోన్ చేయాలి.ఇంట్లో వాటర్ హీటర్ ఉపయోగించేవారు.. నీళ్లు వేడైన తర్వాత స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసేయాలి.అలాగే ఉరుములు, మెరుపులతో వర్షం పడుతున్నప్పుడు డిష్ కనెక్షన్ తీసేయాలి.భారీ వర్షం పడుతున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, కంప్యూటర్, వంటి వాటిని పూర్తిగా ఆఫ్ చేయాలి. లేకపోతే అవి పాడైపోయే ప్రమాదం ఉంటుంది. వర్షం పడేటప్పుడు ఎట్టిపరిస్థితుల్లో స్టే వైర్, విద్యుత్ తీగల కింద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలబడకూడదు. వీలైనంత వరకు వాటికి దూరంగా ఉండాలి. అలాగే పశువులను విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచాలి. ఇంట్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే మీ లైన్‌మెన్‌కి లేదా ఇతర అధికారులకు తెలియజేయాలి. అనుకోకుండా ఎవరికైనా విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురైతే.. రక్షించడానికి మెటల్ వస్తువులు, ఇనుప రాడ్లు వాడరాదు. చెక్క లేదా ప్లాస్టిక్‌తో చేసిన వస్తువులను వాడాలి.తుఫాన్ అధికంగా వున్న నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా వుంటారని ఆశిద్దాం.

# ప్రజా ఉద్యమానికి మద్దతుగా తరలిరండి

**– ఉచిత వైద్యం అందకుండా కూటమి కుట్ర – పేదల కల జగనన్న తోనే సాధ్యం – పోస్టర్లు ఆవిష్కరించిన వైయస్ మనోహర్ రెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు వ్యతిరేకంగా చేస్తున్న వైద్య కళాశాలల ప్రైవేటీకరణ పై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న ప్రజా ఉద్యమానికి మద్దతుగా ఈ నెల 28 వ తేదీ చేపడుతున్న నియోజకవర్గ స్థాయి ర్యాలీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం స్థానిక భాకరాపురం లోని జగన్ క్యాంపు కార్యాలయం నందు వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ కౌన్సిలర్ కోడి రమణ వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో ల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా వైద్యాన్ని ఖూనీ చేసిందని,పేదల కల జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం అవుతుందన్నారు. కళాశాలల్లో ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ) విధానాన్ని అడ్డుకునేందుకు అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో ఈ నెల 28వ తేదీన ప్రజా ఉద్యమం కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ కావాలనే పేద ప్రజల కలను నిజం చేసేందుకు జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు నిర్మాణానికి ముందుకు వస్తే..కక్ష సాధింపుతో కూటమి ప్రభుత్వం వారి బినామీ అయిన ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం దుర్మార్గమని ప్రజలకు ఉచితంగా అందాల్సిన నాణ్యమైన వైద్యాన్ని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పూర్తిగా ఖూనీ చేసిందని వెనకబడిన వర్గాలు వారు అభ్యున్నతి సాధించాలని సంకల్పంతో ఒకవైపు వైద్య విద్యను తీసుకురావడంతో పాటు, ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించాలని ఒక మంచి ఉద్దేశంతో ఈ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణానికి శ్రీకారం చుడితే ఈరోజు కూటమి ప్రభుత్వం ఒక రాజకీయ కక్ష తో, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి అయితే వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కి మంచి పేరు వస్తుందని దురుద్దేశంతోను చంద్రబాబు బినామీలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వారికి ఈ మెడికల్ కాలేజిలను కట్టబెట్టడం కోసమే వైద్య కళాశాలలను ప్రవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారనీ ఆరోపించారు. వై.యస్. జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలను, ప్రవేటీకరణకు వ్యతిరేకంగాఈ నెల 28న అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో ర్యాలీగా తహసీల్దారులకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ ఈ అంశంపై ఇప్పటికే నిర్వహిస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వంపై తమ నిరసన తెలియజేస్తున్నారన్నారు. ఈ నెల 28న నిర్వహించే ప్రజా ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న, హిమంబి వైసిపి నాయకులు వీరారెడ్డి, కోళ్ల భాస్కర్, జిల్లా సోషల్ మీడియా వివేక్, శ్రీరాములు, సంపత్, కనక, మైనార్టీ నాయకులు నూరుల్లా, ఓ రసూల్, చంద్రమౌళి, పార్నపల్లి కిరణ్, ఇతర వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పెద్ద కుడాల హైస్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని పెద్ద కుడాల గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని,విద్యార్థులకు, ఎస్సై అనిల్ కుమార్ పాల్గొని ఆ స్కూల్ విద్యార్థులు సైబర్ మోసాల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మరియు ఇతర అంశాల గురించి అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు వారికి తెలుపవద్దని విద్యార్థులకు వివరించారు. అలాగే తల్లిదండ్రులు విద్యార్థులను కష్టపడి చదివిస్తున్నారు. అందువలన తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకొని ఇష్టపడి చదవాలి కష్టపడి జాబ్ తెచ్చుకోవాలి తల్లిదండ్రులను సుఖపెట్టాలి అని మనసులో పెట్టుకొని చదవాలని విద్యార్థులకు వివరించారు. అలాగే ఎవరైనా విద్యార్థులపై వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంటపడిన వెంటనే, 100, కాల్ చేయవచ్చని, లేదా 91121100551,9121100549,9121100545, కీ కాల్ చేయవచ్చని ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.

పెద్ద కుడాల హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం, వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ,హైస్కూల్‌లో విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతు న్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతు న్నారని విద్యార్థులు అవ గాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఓటీపీలు చెప్పరాదన్నారు. బాలికలపై అత్యాచారాలకు పాల్పడటం, బాల్య వివాహాల చేయడం, వారిని ప్రోత్సహించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పన్నారు. అలాగే తెలియని యాప్, మెసెజ్‌ల లింక్‌లపై టచ్ చేయరాదని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యకలో పోలీస్ సిబ్బంది, టీచర్స్, రుచిత, అంకల్ రెడ్డి, బసవరాజు, యుగంధరుడు, నాగార్జున రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# కర్నూలు బస్సు దుర్ఘటన బాధకరం

**– మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం**

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** కర్నూలు బస్సు దుర్ఘటన దురదృష్టకరం, బాధకరమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరీ ట్రావెల్స్ బస్సు దగ్ధమై 20 మంది ప్రయాణికులు సజీవ దహనంపై విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వీరికి ప్రభుత్వం, బస్సు యాజమాన్యం పరిహారం చెల్లించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరి ఆత్మలకు ప్రశాంతిని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థించారు.రైల్వే బ్రాడ్ గేజ్ పనులు పునః ప్రారంభించాలి...కడప నుంచి మదనపల్లి మీదుగా బెంగళూరు నూతన రైల్వే బ్రాడ్ గేజ్ పనులను పునః ప్రారంభించాలని తులసిరెడ్డి కోరారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రైల్వే మార్గాన్ని మంజూరు చేసిందని, ప్రాజెక్ట్ వ్యయం రూ.3038 కోట్లు అన్నారు. మొదటి దశలో పెండ్లిమర్రి వరకు పని పూర్తైందన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర వాటా కింద ఇవ్వాల్సిన నిధులు ఇవ్వనందున పనులు నిలిచిపోయినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వీటికి నిధులు ఇవ్వని కారణంగా పనులు జరగలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయాలని, పెండింగ్ భూసేకరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పనులు పునః ప్రారంభించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, ఉత్తన్న, రమణ, నాగరాజు పాల్గొన్నారు.



## బస్సు ప్రమాదం విషాదకరం

**– జనసేన నేత దాసరి రవిశంకర్**

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రైవేట్ బస్సు దగ్ధమై ప్రయాణికులు సజీవ దహనం కావడం తీవ్ర విషాదకరమని జనసేన సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి అంద జేయాలని కోరారు. అలాగే మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ, వీరి ఆత్మలకు ప్రశాంతిని ప్రసా దించాలని భగవంతున్ని ప్రార్థించారు.



# శిథిలావస్థకు చేరిన కలసపాడు ఎంపీడీవో కార్యాలయం

### పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు




**కలసపాడు మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కలసపాడులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం పైకప్పు పెచ్చులూడి ఎప్పుడు కింద పడుతుందో అనేభయాందోళన లో అధికారులు ప్రజలు ఆందోళన చెందుతున్నారు మండల కార్యాలయానికి వచ్చే ప్రజలు కూడా తీవ్ర భయాందోళన చెందుతున్నారు సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ భవనాలు రిపేర్లు చేపించాలని ప్రజలు కోరుతున్నారు. గత కొంత కాలంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం భవనాలు శిదిలావస్తకు చేరడం వలన ప్రభుత్వ యంత్రాంగం ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు మండల ప్రజలు కోరుతున్నారు.మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ యంత్రాంగం వెంటనే ఎంపీడీవో కార్యాలయ మరమ్మత్తుల కోసం ప్రభుత్వ అధికారులు వెంటనే నిధులు మంజూరు చేసి మండల ప్రజా పరిషత్ కార్యాలయం భవనాలు మరమ్మతు పనులు చేసే విషయంలో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు త్వరిత గతిన ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు త్వరిత గతిన ఎంపిడిఒ కార్యాలయ మరమ్మత్తులు చేపట్టి ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ%శీ% అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మండల ప్రజలుకోరుతున్నారు.

# స్వామిత్వ పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** స్వామిత్వ పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి ముద్దనూరు విచ్చేశారు.ఈ సందర్భంగా ఇక్కడ జరిగిన కార్యదర్శుల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ స్వామిత్వ పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఆ అనంతరం జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి ముద్దనూరు మండలంలోని తిమ్మాపురం గ్రామపంచాయతీకి వెళ్లి డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ మరియు పారిశుధ్యం గురించి తిమ్మాపురం గ్రామ ప్రజలతో మాట్లాడారు. పారిశుద్ధ్య నిర్వహణపై గ్రామస్తులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు ,గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ సర్వేలు పాల్గొన్నట్లు డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు తెలిపారు.

# కాయనివంకకు ఉధృతంగా వరద నీరు



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు ముద్దనూరు పట్టణంలోని కాయని వంకకు వరద నీరు రావడంతో పొర్లి ప్రవహిస్తోంది. ఈ వంక కు వరద నీ రావడంతో పలువురు స్థానికులు ఇక్కడికి విచ్చేసి వంక పొల్లి ప్రవహిస్తూ ఉండను చూసి ఆనందించారు.

# కడప నగరంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు..

### స్వయంగా రంగంలోకి దిగిన జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కడప నగరంలో శుక్రవారం సాయంత్రం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్వయంగా జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లు వాహనాలు నడిపేటప్పుడు ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానికి పూర్తిగా తల్లిదండ్రులు బాధ్యత వహించడమే కాకుండా పిల్లల భవిష్యత్తు నాశనం చేసిన వారు అవుతారని వారికి తెలిపారు. నగరంలో సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దాలతో వాహనాలు నడిపితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. కొందరు యువకులు రద్దీప్రాంతాలలో ద్విచక్ర వాహనాలతో స్టన్స్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వీటిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని ఎక్కడైనా పట్టుబడితే వారికి కఠినమైన శిక్షలు విధించడమే కాకుండా వారి వాహనాలు సీజ్ చేసి లైసెన్సు రద్దు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. దుకాణాల ముందు వాహనాలు నిలుపుదల చేయవద్దని ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే దుకాణ యజమానులకు చలనతో పాటు కఠినమైన శిక్ష విధిస్తామన్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ పై ప్రత్యేకంగా నిఘా ఉంచి తనిఖీలు నిర్వహిస్తామన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు వారి భవిష్యత్తు గురించి ఆలోచన చేయాలని జిల్లా ఎస్పీ నచికేత విశ్వనాథ్ కోరారు. ఈ తనిఖీల్లో చిన్న చౌక్ సిఐ ఓబులేసు, ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# నీట మునిగిన పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్

### పంట కాలువలు “కబ్జా” చేయడమే దీనికి ప్రధాన కారణం

### వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ మొత్తం శుక్రవారం నీటితో మునిగి జలమయంగా మారింది.ఈ పరిస్థితికి కారణం గతంలో ఈ ప్రాంతం మొత్తం వరి మగాని ఉండేదని, ప్రస్తుతం ఆ భూభాగంలో అనధికారికంగా టీడీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెన్న రాయుడు నిర్మాణాలు చేశారని వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఈ ప్రాంతం నుండి వర్షపు నీరు వెళ్లడానికి ఉన్న 22 అడుగుల వెడల్పైన పంట కాలువ ఉండేదని, ప్రస్తుతం ఈ పంట కాలువను కబ్జా చేసి, దాని పై గదులు, కాంప్లెక్సులు నిర్మించడం వల్ల నీరు వెళ్లే మార్గం పూర్తిగా మూసుకుపోయిందని అన్నారు. దీని కారణంగా రంగసముద్రం పంచాయతీ పరిధిలోని రెడ్డి నగర్, గిరి నగర్ పరిసర ప్రాంతాల నుండి వచ్చిన వర్షపు నీరు ఆర్టీసీ బస్టాండ్ వద్దే నిలిచి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీ గోవింద రెడ్డి మరియు రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి ల చొరవతో వర్షాలు వచ్చిన సమయంలో జెసిబి ఉపయోగించి కాలువలు శుభ్రపరిచి నీటిని రంగసముద్రం చెరువులోకి మళ్లించే చర్యలు తీసుకున్నారు.ఇప్పుడేమో అలాంటి చర్యలు లేవు. కొన్ని నెలల క్రితం ఇదే సమస్యపై కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మరియు ఆర్డీవో చంద్రమోహన్ లకు వినతిపత్రాలు అందజేసినా, ఎటువంటి స్పందన రాలేదు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టి కాలువలను పునరుద్ధరించి, వర్షపు నీరు కాలువల ద్వారా వెళుటకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వార్డ్ సానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు మున్సిపాలిటీ ఆఫీస్ నందు వార్డ్ సానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలతో శుక్రవారం ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమీషనర్ రంగస్వామి, అసిస్టెంట్ ఇంజనీర్ నిరంజన్ రెడ్డి మరియు సానిటేషన్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించి మున్సిపాలిటీ నందు ప్రతి రోజు చెత్త సేకరణ చేపట్టి , పారిశుద్యం సమస్యలు లేకుండా స్వచ్ఛ మైదుకూరు చేయాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది. అలాగే ఈ వర్షా కాలం నందు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని, బ్లీచింగ్ పొడి క్రమం తప్పకుండా చల్లి, అపరిశుభ్ర వాతావరణం లేకుండా చూడాలని ఆదేశించారు. సానిటేషన్ సెక్రటరీల ధ్వారా సానిటేషన్ వర్కర్ల కు రోజు వారీ పనికి సంబంధించి ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపినారు. మైదుకూరు మున్సిపాలిటీ నందు ఎక్కడే గాని సానిటేషన్‌కి సంబంధించి కంప్లైంట్స్ తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకొం టామని తెలిపారు. ప్రతి రోజు మైదుకూరు మునిసిపల్ కమీషనర్ సానిటేషన్ పనులను పర్యవేక్షించి తనకి నివేదిక అందజేయాలని కోరారు. మున్సిపాలిటీ నందు చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపినారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కనీస వేతనాలు సలహా కమిటీ డైరెక్టర్ దాసరి బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల పత్రాలు, లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వాహనదారులు తప్పనిసరిగా వాహనాల పత్రాలు, లైసెన్స్, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వాడకం, నాలుగు చక్రాల వాహన దారులు సీట్ బెల్ట్ వాడకం తప్పనిసరి అని టూ టౌన్ సిఐ సదాశివయ్య తెలిపారు. శుక్రవారం ఆయన టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆంధ్రకేసరి రోడ్డు లోని పెద్ద గుంత వద్ద నాకాబందీ, వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు, వాహనానికి సంబంధించిన పత్రాలు, లైసెన్స్ కలిగి వుండాలని, లేనిపక్షంలో జరిమానా, చట్ట ప్రకారం చర్యలు వుంటాయని వివరించారు.

# ఊటుకూరు రింగ్ రోడ్డులో వాహనాల తనిఖీ




**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలంలోని ఊటుకూరు రింగ్ రోడ్డులో పోలీసులు విస్తృత వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా వాహనదారుల వద్ద డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, హెల్మెట్ వినియోగం వంటి అంశాలను పరిశీలించారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ప్రకాశ్ బాబు, చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ సీఐ బాల మద్దిలేటి, ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా
శనివారం 25 అక్టోబర్ 2025

# బోనాలలో కొండచిలువతో కలకలం

## పామును పట్టి అడవిలో వదిలిన మధుసూదన్ రెడ్డి



**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని బోనాల గ్రామంలో వారం రోజుల నుండి ఆ గ్రామంలో కొండచిలువ అక్కడక్కడ కనిపిస్తుండగా శుక్రవారం ఉదయం 8:30 సమయంలో యమ్మనూరు రామాంజనేయరెడ్డి తన కలము లోకి పశువుల గడ్డి కొరకు గడ్డివాము దగ్గరికి వెళ్ళగా ఈ వర్షానికి గడ్డి వామీ వద్ద కొండచిలువ కనిపించడంతో ఒక్కసారిగా ఆ రైతు ఉలిక్కిపడ్డాడు ఆ కొండచిలువ చూసి పరుగు పరుగున ఆ గ్రామంలోకి వచ్చి అక్కడున్న గ్రామస్తులతో చెప్పగా ఆ గ్రామస్తులు సింహాద్రిపురం మండలం బెదిరించర్ల గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డికి ఫోన్ చేయగా అతను ఎక్కడ పాములు ఎక్కడ ఉన్న పాములు పడుతుంటారు. ఆ గ్రామస్తులు అతనికి సమాచారం ఇవ్వగా వెంటనే అతను వచ్చి ఆ కొండచిలువను మధుసూదన్ రెడ్డి చాక చక్యంతో పామును పట్టి ఒక సంచిలోనికి వేశాడు అప్పుడు ఆ గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ మధుసూదన్ రెడ్డి ఆ కొండచిలువును పట్టుకొని దూరంగా అడవిలో వదిలేస్తానని గ్రామస్తులకు తెలిపారు.

# గంజికుంట హరిజనవాడను పరిశీలించిన స్వర్ణాంధ్ర విజన్ 2047 బృందం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రణాళికా శాఖ మరియు పి 4 ఫౌండేషన్ రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు మైదుకూరు మండలంలోని గంజికుంట గ్రామంలోని హరిజన వాడను శుక్రవారం (యాంగ్ ప్రొఫెషనల్, స్వర్ణాంధ్ర విజన్ 2047) వినోద్ కుమార్ పువ్వాడి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పి4 కార్యక్రమం కింద మైదుకూరు రూరల్ మండలంలోని గంజికుంట హరిజనవాడ అంగనవ్వాడి మరియు ఎలిమెంటరీ స్కూల్ లను పరిశీలించి, కాలనీ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. ఆ సమస్యలను రిపోర్ట్ రూపంలో స్వర్ణాంధ్ర విజన్ రాష్ట్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మురళి, CVAPU సిబ్బంది మంజుల, శ్రీనివాసులు రెడ్డి, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# మైనర్లు వాహనాలు నడిపితే జరిమానా

## డి.ఎస్.పి మురళి నాయక్



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** మైనర్లు వాహ నాలు నడిపితే జరిమానా విధిస్తామని డీఎస్పీ మురళి నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పూలంగళ్ళ సర్కిల్ వద్ద డిఎస్పి నాయక్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిఐ హాజ్ హెూలీ లు వాహనాలు తనిఖీ చేస్తూ వాహనాల రికార్డులను పరిశీలించారు. అనంతరం డిఎస్పి మురళి నాయక్ మాట్లాడుతూ కొంతమంది తమ పిల్లలకు మోటార్ బైక్‌లు ఇస్తున్నారని, దీంతో వీరు నిబంధనలను ఉల్లంఘించటంతో పాటు ప్రమాదంలో పడే అవకాశం ఉన్నందున మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపటం చట్టరీత్యా నేరమన్నారు. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్‌ల కుటుంబ సభ్యులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారితో పాటు వారితో కలసి వెళ్ళేవారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించ కుండా వాహనాలు నడిపే వారి బైక్‌లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. జరిమానాలు మూడుకు మించి ఉంటే వారి లైసెన్స్ రద్దు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక శుక్రవారం చౌడేశ్వరికి విశేష పూజలు



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ :** సింహాద్రి గ్రామం బైపాస్ రోడ్డు నందు కొలువై ఉన్న కొత్త చౌడేశ్వరి దేవి ఆలయంలో కార్తిక మాసం తొలి శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా, మహిమగల అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం సాయంకాల సమయాన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మహిళల పెద్ద సంఖ్యలో దీపాలు వెలిగించి భక్తి చాటుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు లేని వాహనదారులకు జరిమానా ఎస్సై తిమోతి



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు లోని తెల్లపాడు క్రాస్ రోడ్లో శుక్రవారం కలసపాడు ఎస్సై ఎల్ తిమోతి మరియు సిబ్బంది తో వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ పిల్లల డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రికార్డు లు లేని వాహనాలను సీజ్ చేసి వాటి పై చలానాలు విధించడం అయినది. ఇందులో భాగంగా సుమారు 15 నెంబర్ ప్లేట్ లేని లను, ముగ్గురు మైనర్ పిల్లలు నడిపే వాహనాలను సీజ్ చేయడం జరిగింది. వారి దగ్గర నుంచి 2775 రూపాయలు జరిమానా విధించామని కలసపాడు ఎస్ఐ తిమోతి తెలియజేశారు.

# పారిశుద్యపనులు పట్టించుకోని అధికారులు



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పుల్లారెడ్డిపల్లె గ్రామపంచాయతీ లోని పుల్లారెడ్డి పల్లె ఎస్సీ కాలనీలో గత మూడు సంవత్సరాల నుంచి నివాస గృహాల ముందు పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో వీధులలో వర్షం వస్తే వర్షపు నీటితో మా ఇండ్ల ముందర, మా వీధులలో చెత్తా చెదారాన్ని పట్టించుకునే నాధుడు కరువాయేనే అంటూ గ్రామ ప్రజలు వాపోతున్నారు మా కాలనీలో వర్షపు నీటి నిల్వ అయ్యి దోమలు కీటకాలు ఎక్కువయి పిల్లలను పెద్దలను కుట్టి విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నా యని పలు సార్లు సంబంధించిన అధికారులతో ఎన్నిసార్లు చెప్పినా మా గోడు వినిపించు కోలేదని పుల్లారెడ్డి పల్లె ఎస్సీ కాలనీ ప్రజలు వాపోయారు. మా ఇంటివీధులలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో మా గ్రామ ప్రజలు అక్కడ వరి నాట్లు వేయడం జరిగింది సంబంధించిన అధికారులు స్పందించి వెంటనే మా గ్రామంలో వీధులలో వర్షపు నీటి నిల్వ ఉండకుండా పనులు చేపించాలని ప్రజలు తెలియజేశారు. గ్రామంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లక పోవడం వల్ల ప్రజలు దోమల భారీ నుండి కాపాడాలని వారు కోరుతున్నారు.



# మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

## వైఎస్‌ఆర్సీపి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదంలో పలువురు సజీవదహనం కావడంపై వైఎస్‌ఆర్సీపి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటన తనను కలిచి వేసిందని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆయన, వారికి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అలాగే, చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు తక్షణమే ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# వాహనాల తనిఖీ నిర్వహించిన సీఐ, ఎస్ఐ.



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ లో పోరుమామిళ్ల సీఐ శ్రీనివాసులు, ఎస్సై కొండా రెడ్డి మరియు సిబ్బందితో కలిసి శుక్రవారం వాహనాలు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ పిల్లల డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి వాటి పై చలానాలు విధించారు. సుమారు 15 నెంబర్ ప్లేట్ లేని వాహనాలను, ముగ్గురు మైనర్ పిల్లలు నడిపే వాహనాలను సీజ్ చేశారు.

# వైస్సార్సీపీ మూడంచెల స్థాయిలలో పరిశీలకుల నియామక సమావేశం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మూడంచెల స్థాయిలలో పరిశీలకుల నియామకం గురించి సమావేశం నిర్వహిస్తున్నట్లు మైదుకూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి తెలిపారు. రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మరియు మూడంచెల రాష్ట్ర స్థాయి పరిశీలకులు వజ్ర భాస్కర్ హాజరవుతున్నట్లు తెలిపారు. కావున మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# భారీ వర్షాల నేపథ్యంలో శానిటరీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## ప్రజా వైద్యాధికారి సౌదాగిరి రమేష్



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** తుఫాను ప్రభావం వల్ల గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలువలు రోడ్లు జలమయం అయ్యాయని ఎక్కడైనా కాలువలు చెత్త చెదారంతో నిండిపోయి ఉంటే వెంటనే అప్రమత్తమై వాటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కడప నగరపాలక సంస్థ ప్రజా వైద్యాధికారి సౌదాగిరి రమేష్ సానిటరీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగర పర్యటనలో భాగంగా లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ఏడు రోడ్ల కూడలి నందు పెద్ద కాలువ బ్లాక్ అయినట్టు గుర్తించి గల్ఫర్ సహాయంతో పెద్ద కాలువను శుభ్రం చేయాలని తెలిపారు. నగరంలో పలు ప్రాంతాల్లో ఉన్న పెద్ద కాలువలను పరిశీలించారు. తుఫాన్ ప్రభావం తగ్గేంత వరకు శానిటరీ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. నగరంలో ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చిన పరిష్కరించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వర్షం పడుతున్న కూడా క్లాప్ ఆటోల ద్వారా చెత్త సేకరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సచివాలయ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.